


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శనివారం 7 జూన్ 2025 | పేజీలు : 8


## గ్రామాల్లో అభివృద్ధి పనులు

# ముమ్మరం చేయాలి




- పల్లెల్లో పారిశుధ్యం మెరుగు పడాలి
- ప్రభుత్వ వైద్యశాలల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- ఒంగోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

**ఒంగోలు, మేజర్‌న్యూస్ :**

సమన్వయంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. శుక్రవారం ఒగోలు మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని పలు విషయాలు మాట్లాడారు. అనేక అంశాలపై సమీక్షించారు. ప్రధానంగా ఒంగోలు మండల పరిధిలోని గ్రామాల్లో అభివృద్ధి పనులపై ప్రత్యేకదృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో పరిశుధ్యం ఇంకా మెరుగుపడాలి. మేజర్ మిగతా 3లో...



# అన్నదాతకు అండగా సాంబన్న

- వీడనున్న బర్లీ పొగాకు రైతుల కష్టాలు..
- పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం కీలక నిర్ణయం
- రంగంలోకి మార్కెఫెడ్ అధికారులు
- క్షేత్రస్థాయిలో పర్యటించిన రాష్ట్ర అధికారులు
- పర్చూరులో ప్రదర్శన నిర్వహించిన రైతులు
- బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేసిన రైతులు
- సీఎం చంద్రబాబు,మంత్రి అచ్చెన్న, ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలిపిన రైతులు

**చీరాల, మేజర్‌న్యూస్:**

నల్లబర్లీ పొగాకు రైతుల కష్టాలు వీడనున్నాయి. ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి ఫలితంగా ప్రభుత్వం పొగాకు రైతుల సమస్యలపై కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో అన్నదాతల్లో ఆనందం వెల్లి విరుస్తుంది. అన్నదాతల ఆప్తుడిగా రైతులకు అనునిత్యం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అండగా నిలుస్తున్నారు. నల్లబర్లీ రైతుల సమస్యలపై ఎమ్మెల్యే ఏలూరి అహర్నిశలు శ్రమించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయశాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్ కమిషనర్ ఢిల్లీరావులకు సమస్య తీవ్రతను వివరించారు. ఎమ్మెల్యే ఏలూరి అభ్యర్ధన మేరకు గుంటూరులో మంత్రి అచ్చెన్న అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్ కమిషనర్ ఢిల్లీ రావు క్షేత్రస్థాయిలో పొగాకు నిల్వలను పరిశీలించారు. తర్వాత కొనుగోలు సమస్యపై ప్రత్యేక మోనిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేశారు. రైతు కష్టాలను కంపెనీల తీరును ఎమ్మెల్యే ఏలూరి నేరుగా ప్రభుత్వానికి విన్నవించారు. స్పందించిన ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో వ్యవసాయ మిగతా 3లో...

# ముస్లిం సమాజానికి బక్రీద్ శుభాకాంక్షలు

**మంత్రులు స్వామి, గొట్టిపాటి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా, ఎస్పీ దామోదర్**









ఒంగోలు, మేజర్‌న్యూస్: ముస్లిం సోదర సోదరీమణుల ందరికీ బక్రీద్ శుభాకాంక్షలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోల శ్రీబాల వీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా, ఎస్పీ ఏ ఆర్.దామోదర్‌లు తెలియజేశారు. త్యాగానికి, మిగతా 3లో...

# కూటమి సర్కార్ సంక్షేమ పాలనకు ప్రజల మద్దతు

- సుపరిపాలనకు శ్రీకారం.. అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యం
- అభివృద్ధి సీఎం చంద్రబాబుకే సాధ్యం: మంత్రి అనగాని



8 లో

# మెగా డిఎస్సీ పరీక్షలు ప్రారంభం

**ఒంగోలులో బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్‌లో పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

ఒంగోలు, మేజర్‌న్యూస్:

జిల్లాలో మెగా డిఎస్సి పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నుంచి డిఎస్సి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలులో మెగా డిఎస్సీ పరీక్ష జరుగుతున్న బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. కేంద్రంలో పరీక్ష జరగుతున్న తీరుతెన్నులను ఆమె పరిశీలించారు. అభ్యర్థులకు అక్కడ కల్పించిన వసతులను, పరీక్ష నిర్వహణను, మిగతా 3లో...




సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# మా కాలనీలో సమస్యలను పరిష్కరించండి



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలో నూతనంగా ఏర్పడిన పీఎంవై ఎన్టీఆర్ నగర్ (పాత జగన్ కాలనీ) ని అభివృద్ధి చేయాలని సిమెంట్ రోడ్లు,డ్రైనేజీలు నిర్మాణాలు చేయాలని తక్షణం వీధిలైట్లు, మంచినీళ్ళు,పారిశుధ్య నిర్వహణ నివాసానికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరుతూ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని.సత్యప్రసాద్ కు సిపిఎం ఆధ్వర్యంలో పీఎంవై ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీగా సమస్యలపై వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా స్పందించిన మంత్రి అనగాని సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తామన్నారు,ఎన్టీఆర్ నగర్ నివాసదారులు లక్షలా రూపాయలు అప్పులు చేసి ఇళ్ళు కట్టుకున్నాము రోడ్లు లేవని,వర్షం వస్తే నీళ్ల మధ్యలో పాములతో భయపడుతూ నివాసం ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుందని మహిళలు మంత్రి అనగాని వద్ద వాపోయారు. ఈ సందర్భంగా సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు ఇళ్లస్థలాలు పంపిణీ చేసిన చాలాచోట్ల కనీస సదుపాయాలు కల్పించిన నేపథ్యంలో పేదల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని రేపల్లె పట్టణంలో పెద్దసంఖ్యలో ఇల్లు నిర్మాణం చేసుకుని నివాసం ఉంటున్న ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కోసం స్థానిక శాసన సభ్యులుగా మంత్రివర్యులు బాధ్యత తీసుకుని కనీస సదుపాయాలు కల్పించాలని కోరారు. జిల్లాలో నివాస ప్రాంతాల్లో అభివృద్ధి కోసం 90 కోట్లు ప్రతిపాదనలు పంపారు . రేపల్లె పట్టణంలో ఎన్టీఆర్ నగర్ కోసం 35కోట్లు ప్రతిపాదనలు పంపారు. ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కోసం మంత్రి చొరవ చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ కన్వీనర్ వి.ధనమ్మ, కో కన్వీనర్ కె.రవికుమార్, సహాయ కార్యదర్శి కే నాంచారమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు,కె. వీరాంజనేయులు,ఎస్.కె గౌసే పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఆనందబాబు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ నాయకులు కొలుసు పోతురాజు-రామలక్ష్మి దంపతుల కుమారుడు శివ బాలకృష్ణ-మీనాక్షిల,వివాహం సందర్భంగా భట్టిప్రోలు లోని పోతురాజు ఇంటి వద్ద జరిగిన రిసెప్షన్ సందర్భంగా నూతన వధూవరులను మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అక్షితలు జల్లి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,డొక్కు శ్రీనివాసరావు లు,బట్టు మల్లికార్జునరావు,కుక్కల వెంకటేశ్వరరావు,యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, తిరువీధుల బాలాజీ, వెంకటేశ్వరరావు కుంచె,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతిభ అవార్డుకు ఎంపికైన విద్యార్థులు





నిజాంపట్నం, మేజర్ న్యూస్: 2024-25 విద్యా సంవత్సరం లో పదవ తరగతిలో ఉత్తీర్ణులైన అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ప్రతిభ అవార్డుకు మండల కేంద్రంలో ఉన్న ఆక్స్ ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ముగ్గురు ఎంపికయ్యారు. వారిలో పీతా నాంచారయ్య 589 మార్కులు, పరిశా నాగ పార్వతి నిహారికకు 583 మార్కులు, కొలగాని రామలక్ష్మి కి 576 మార్కులు పొందిన విషయం పాఠకులకు విదితమే మండలంలోని ఆయా పాఠశాలలో ఏడుగురి విద్యార్థులు ప్రతిభ అవార్డుకు ఎంపిక అవ్వగా అందులో ముగ్గురు ఆక్స్ ఫర్డ్ విద్యార్థులకు ప్రతిభా అవార్డు కు అవకాశం రావడం గర్వకారణం. వీరిని రాష్ట్ర ప్రభుత్వం అవార్డులతో సత్కరించనున్నారని ఆక్స్ ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ నాయుడు తెలియజేశారు. అంతేకాక విద్యార్థుల విజయానికి కారకు లైన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

## మూగజీవాలను వధిస్తే చర్యలు తప్పవు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బక్రీద్ పండగ పర్వదినం సందర్భంగా మూగజీవాలైన గోవులు,దూడలు,ఒంటెలను వధిస్తే జంతువుల సంరక్షణ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పశువర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు హెచ్చరించారు.జంతు సంరక్షణ,గోవధ నిషేధ చట్ట ప్రకారం రాష్ట్రంలో గోవులు,దూడలు వధపై నిషేధం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు జంతు వధ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. చట్టాలను గౌరవించి స్వచ్ఛందంగా గోవధను అందరూ నిషేధించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## వెల్లటూరులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిపోలు మండలం వెల్లటూరు గ్రామంలోని కృష్ణానది చినరేవు వంతెన పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం పడివున్నదని భట్టిప్రోలు ఎస్ ఐ.ఎం శివయ్య తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కృష్ణానది చిన రేవు వంతెన పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం పడివున్న నేపథ్యంలో స్థానికుల సమాచారం మేర సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు.మాసిన గడ్డంతో,గళ్ళ చొక్కా కలిగి,పూల లుంగీ ధరించి ఉన్న ఈ వ్యక్తి కి ఎడమకాలు పోలియో కలిగి ఉన్నాడన్నారు.ఇతను వయస్సు సుమారు 45 సంవత్సరాలు ఉండవచ్చునని, మృతదేహం ప్రక్కన పూల డిజైన్ కలిగిన సంచి ఒకటి ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం




సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: యోగాంధ్రలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో బాపట్ల మండలం నగరవనంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగా అత్యంత ప్రాచీనమైన భారతదేశంలో రూపొందించిన ప్రక్రియ అని ఆయన తెలిపారు. యోగాను ఎన్నో సంవత్సరాల కిందట ఋషులు, పూర్వీకులు రూపకల్పన చేశారని ఆయన అన్నారు. దయనందిన జీవితంలో మానవులందరూ యోగాను సాధన చేస్తే వారి శరీరం ఆరోగ్యంగా,మానసిక స్థితి సమతుల్యతతో అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఐక్యరాజ్యసమితి ఆమోదించి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్రంలో అత్యంత భారీగా ఒక మాస్ యోగ నిర్వహించి ఆ చరిత్రను తిరగరాయడానికి ఈ నెల 21వ తేదీన విశాఖపట్నం ఆర్కే బీచ్ నుండి శ్రీకాకుళం వరకు 5 లక్షల మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. జిల్లాలో ఈ నెలను యోగా మహోత్సవంగా జరుపుకుం టున్నామని, దానికి యోగాంధ్ర అని పేరు పెట్టుకున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 21న రామాపురం బీచ్, సూర్యలంక బీచ్‌లో పెద్ద ఎత్తున వేలాది మందితో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.గంగాధర్ గౌడ్, డిఆర్‌డిఎ పిడి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, జిల్లా అధికారులు, ఎన్‌సిసి విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ డయాగ్నోస్టిక్స్ సెంటర్‌ను ప్రారంభించిన కృష్ణకిషోర్‌రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్‌లో చీమల సుబ్బారెడ్డి, డీ.పవన్ కుమార్, ఎస్.బాలకృష్ణ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధునిక పరికరాలతో ప్రారంభించిన దయాగ్నోస్టిక్స్ సెంటర్‌ను పరిశీలించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శానేషావలి, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, స్థానిక కౌన్సిలర్ దమ్మ రమేష్, పట్టణ నాయకులు ఎలిశెట్టి వెంకటప్ప, కోఆప్షన్ సభ్యులు దమ్మాల జనార్ధన్, వేములపాటి చంటి, జిల్లెల్ల సంపత్ కుమార్ రెడ్డి, పుల్లారెడ్డి, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా గుర్రంపై బోయళ్ల ఆదిరెడ్డి ఊరేగింపు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణం వి.ఆర్.నగర్ శ్రీరాచూరి పెద్దమ్మతల్లి తిరునాళ్ళ ఉత్సవాల సందర్భంగా చివరిరోజు సంప్రదాయంగా నిర్వహించే గుర్రంపై అమ్మవారి దర్శనం అవకాశం ఈసంవత్సరం రెడ్డికి అవకాశం రావడంతో బోయళ్ళ కుటుంబీకుల వంశస్తులు బోయళ్ళ ఆదిరెడ్డి గుర్రంపై వెళ్లి పెద్దమ్మతల్లిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని డిజిపేట రహదారి నందు రాములవారి దేవస్థానం నుండి బోయళ్ళ ఆదిరెడ్డి పెండి కుమారుడుగా ముస్తాబై పూజలు చేసి ప్రత్యేకంగా అలంకరించిన గుర్రంపై కూర్చుని మేళతాళాలు తప్పెట్లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అభివాదం చేసుకుంటూ కోలాహలంగా పెద్దమ్మతల్లి దేవస్థానం వరకు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు బోయళ్ళ ఆదిరెడ్డికి కరచాలనం చేసి అభినందనలు తెలిపారు. పామూరు సిఐ భీమా నాయక్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణమంతా ప్రజలతో జనసంద్రం నెలకొన్నది.

## ఆంజనేయ స్వామి ఆలయ భూమి పూజలో కృష్ణకిషోర్‌రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఓబుళాపురం పంచాయతీ, దొడ్డంపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయ భూమి పూజ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ స్థల ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, సొసైటీ బ్యాంకు డైరెక్టర్ సంగని ప్రతాప్ రెడ్డి, పల్లా సుధాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, జయరామిరెడ్డి, నారాయణ రెడ్డి, ప్రభాకర్, గోపాల్ నాయక్, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేసిన వేగ జ్యువెలర్స్ అధినేత



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లింగోద్భవస్వామి వారి ఆలయ నైరుతి భాగంలో జీర్ణమైన శ్రీ స్వామివారి కళ్యాణ మండప స్థానములో నూతనంగా విశాలమైన శిలా కళ్యాణ మండపానికి ఈరోజు శంకుస్థాపన మహోత్సవం వేగ జ్యువెలర్స్ అధినేత వనమా నవీన్ కుమార్ దంపతులు చేతుల మీదుగా జరిగినది. ఈ ఆలయం తూర్పు భాగంలో నూతనంగా నిర్మాణం చేయబడిన పురాణ కాలక్షేప భవన ప్రారంభోత్సవం తెల్లబాటి శ్రీనివాసరావు దంపతులు సనక రఘువంశీ దంపతులు ద్వారా జరిగినది. ఈ సందర్భంగా వాస్తు హోమము శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవము జరిపి వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాద వినియోగములు జరుపబడినవని. ఈ కార్యక్రమానికి నెల్లూరు సిఐ హజరత్ బాబు దంపతులు చందోలు ఎస్సై శివకుమార్ దంపతులు హాజరై స్వామివారికి తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమాలలో చందోలు, కుంచలవారిపాలెం, పొన్నూరు గ్రామాల నుండి అనేకమంది భక్తులు విచ్చేశారని ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు.

# అన్నదాతకు అండగా సాంబన్న



(మొదటిపేజీ తరువాయి)

శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తో పాటు విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్లు పంటలను పరిశీలించి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి అందించిన నివేదికకు సీఎం చంద్రబాబు స్పందించారు. మార్క్ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం ప్రభుత్వం సిద్ధం చేసింది.

**ప్రభుత్వం కీలక నిర్ణయం... క్షేత్రస్థాయిలో అధికారులు**

రాష్ట్రంలో ఏడు మార్కెట్ యార్డుల ద్వారా బర్లీ పొగాకు కొనుగోలు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. క్షేత్రస్థాయిలో పంట నిల్వలకు గోడౌన్ల మార్కెటింగ్ మార్క్ ఫెడ్ అధికారులు పరిశీలించారు. కంపెనీలు కొనగా మిగిలిన ఉత్పత్తి ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని పర్చూరు, ఇంకొల్లు, మార్టూరు, పెదనందిపాడు, ప్రత్తిపాడు, చిలకలూరిపేట, మద్దిపాడు యార్డుల ద్వారా సేకరణ ప్రారంభించనున్నారు.

**రైతుల్లో ఆనందం... సీఎంకు ధన్యవాదాలు...**

తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న పొగాకు రైతులు ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడంతో రైతుల్లో ఆనందం వెల్లి విరిసింది. పర్చూరులో రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, కమిషనర్ ఢిల్లీ రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం రైతుల కోసం తీసుకున్న నిర్ణయం పట్ల కృతజ్ఞతగా పర్చూరులో ప్రదర్శన నిర్వహించారు. బొమ్మల సెంటర్లోని ఎన్టీఆర్ ,అంబేద్కర్ , వంగవీటి రంగా విగ్రహాలకు రైతుల పూలమాల వేశారు. కూటమి ప్రభుత్వం... రైతు ప్రభుత్వం ... జయహో చంద్రబాబు... జై ఏలూరి... అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రైతుల పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతుల పక్షపాతిగా రైతుల కోసం నిరంతరం ఎమ్మెల్యే ఏలూరి కృషి చేస్తున్నారని కొనియాడారు. రైతుల కోసం నల్లబర్లీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించడంలో ఎమ్మెల్యే ఏలూరి కృషి అమోఘం అన్నారు. దేశ చరిత్రలో ప్రభుత్వం నల్ల బర్లీ పొగాకు కొనుగోలు చేసిన దాఖలాలు లేవని, ఎమ్మెల్యే ఏలూరి చొరవతోనే ప్రభుత్వం పొగాకు కొనుగోలుకు రంగంలోకి దిగిందని పేర్కొన్నారు.



# గ్రామాల్లో అభివృద్ధి పనులు ముమ్మరం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పంచాయితీల్లో క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. అవసమైన గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండల అధికారులు, వివిధ శాఖాధికార, సిబ్బంది, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# మెగా డిఎస్సీ పరీక్షలు ప్రారంభం



బందోబస్తును పరిశీలించారు. అభ్యర్థులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా అన్ని వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో మెగా డిఎస్సీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా అన్నీ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 8 కేంద్రాల్లో మెగా డిఎస్సీ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా పరీక్ష జరుగుతుందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక డిపార్ట్ మెంటల్ అధికారిని నియమించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ వెంట అర్బన్ తాహసీల్దార్ మధుసూదన్ రావు, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలి

## – జీజీహెచ్‌లో విభాగాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఒంగోలు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్న ఎం.ఎన్.సి.యు, ఎస్.ఎన్.సి.యుల ద్వారా అవసరమైన మౌలిక సదుపాయాలతో నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా వైద్యాదికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఒంగోలులోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జిజిహెచ్)ని మదర్ న్యూ బోర్న్ కేర్ యూనిట్, స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్‌లలో చేపడుతున్న మరమ్మతు పనులను పరిశీలించి వైద్యాదికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం మదర్ న్యూ బోర్న్ కేర్ యూనిట్, స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్‌లలో అన్నీ మౌలిక సదుపాయాలతో నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలు విభాగాలను పరిశీలించి, రోగులతో మాట్లాడి అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట డిసిహెచ్‌ఎస్ డా శ్రీనివాస నాయక్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సుపరింటెండెంట్ డా. ఏడుకొండలు, వైద్యులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో యువకుడు మృతి



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: గుండెపోటుతో యువకుడు మృతిచెందిన ఘటన మండల కేంద్రం నాగులుప్పల పాడులో చోటుచేసు కొంది. గ్రామానికి చెందిన చండూరు ప్రసన్నకుమార్ ఉదయం స్థానిక పోలేరమ్మ ఆలయం వద్ద కూర్చున్నారు. ఒక్కసారిగా చాతిలో అసౌకర్యంగా ఉందని, గుండెపోటుతో అక్కడే కుప్పకూలి మృతిచెందాడు. ఆయన మృతి స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేసింది

# ముస్లిం సమాజానికి బక్రీద్ శుభాకాంక్షలు

(మొదటిపేజీ తరువాయి)

సహనానికి ప్రతీక బక్రీద్. ఈ పండుగ సమాజంలో స్నేహం, త్యాగం, మానవతా విలువలను బలపరిచేలా ప్రతి ఒక్కరినీ ప్రేరేపిస్తుంది. మత, మానవతా విలువలకు ప్రతిబింబంగా నిలిచే ఈద్ మిల్లాదునుబి (బక్రీద్) ప్రజలందరిలో ఐక్యతా, సమానతా భావాలను మరింతగా పెంపొందించాలి కోరుకుంటున్నాను. ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఒక్కరికి ఆనందం, శాంతి, ఆరోగ్యాన్ని అందించాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలను తెలియజేశారు.

# మద్యం మత్తులో ఒకరిపై ఒకరు దాడి

## ప్రసాద్ థియేటర్ మద్యం షాప్ వద్ద ఘటన





చీరాల, రూరల్ న్యూస్ : ఇద్దరు యువకులు మద్యం షాపు వద్ద ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘటన పట్టణం లోని ప్రసాద్ థియేటర్ సమీపంలో ఉన్న మద్యం దుకాణం వద్ద శుక్రవారం రాత్రి జరిగింది. పట్టణంలోని మరియమ్మ పేటకు చెందిన ఉదయ్ భాస్కర్ మరియు లక్ష్మీపురంకు చెందిన మల్లి రాజేష్ ఇద్దరు మద్యం దుకాణం వద్ద ఒకరితో ఒకరు ఘర్షణ పడ్డారు. అయితే ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ వారి ఇరువురి ఘర్షణలో మద్యం సీసాలతో దాడి చేసుకోవటంతో ఇరువురుకి తీవ్ర గాయాలు అయ్యాయి. అయితే చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు స్థానికులు తరలించారు. వైద్య సేవలు అందించిన వైద్యులు ఇరువురిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేశారు. సమాచారం అందుకున్న అవుట్ పోస్ట్ పోలీసులు క్షతగాత్రులైన ఇరువురి వద్ద వివరాలు సేకరించారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు శిక్షణ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఎంఈవోలు టి.రవికుమార్, ఈ.వీ రమణయ్యలు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 12 నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వివిధ ఆహార పదార్థాలను వండించి వాటిలోని పోషక విలువల గురించి తెలియజేశారు. అదే విధంగా వంటశాల పరిశుభ్రంగా ఉండాలన్నారు.


**ONGOLE MUNICIPAL CORPORATION**

'E' Procurement Tender Notice No. 336 to 395 . 2025-26, Dt.06.06.2025

| | | |
|---|---|---|
| | | 336 to 395 / 2025-26 |
| 1. Number of Works | : | 60 |
| 2. Total value of works | : | Rs. 559.81 Lakhs |
| 3. Download Start Time | : | 09.06.2025 @ 5.00 PM |
| 4. Download End Time | : | 23.06.2025 @ 5.00 PM |

For Details - www.apeprocurement.gov.in, Ph: 98499 06599

Executive Engineer, Ongole Municipal Corporation



**పొదిలి పురపాలక సంఘం కార్యాలయము**

తేది: 06.06.2025

**పత్రిక ప్రకటన**

పొదిలి పెద్ద బస్టాండ్ నందు గ్రామపంచాయితీ లీజు అగ్రిమెంట్ మేరకు గతములో సులభ్ కాంప్లెక్స్ నిర్వహించియున్నారు. సదరు సులబ్ కాంప్లెక్స్ నిర్వహించిన స్థలమునకు సంబందించి గతములో అవాంతర సంఘటనల వలన సదరు నిర్మాణం కూల్చి వేయడం జరిగినది. ప్రస్తుతం పొదిలి పట్టణము నందు ఎటువంటి పబ్లిక్ టాయిలెట్స్ లేనందున ప్రయాణికులు, వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. కావున సదరు స్థలములో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణము చేయవల్సిందిగా ప్రజలు, ప్రయాణికులు, వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు అందరూ పొదిలి పుర పాలక సంఘం వారిని పలుమార్లు కోరియున్నారు.

కావున పొదిలి పట్టణ పెద్ద బస్టాండ్ నందు ప్రయాణికులు, వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గతములో కూల్చివేయబడిన సులబ్ కాంప్లెక్స్ స్థానములో మరలా నూతనముగా పురపాలక సంఘం ఆధ్వర్యములో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం చేయదలచియున్నాము. కావున సదరు స్థలములో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం చేపట్టబోవుచున్నందున అభ్యంతరములు ఎవరికైనా ఉన్న యెడల 3 రోజులలో పొదిలి మున్సిపల్ కార్యాలయమునకు తెలియజేయవలసినదిగా కోరడమైనది.

కమిషనర్
పొదిలి పురపాలక సంఘం



## ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యం

రెపల్లె, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆశయంతో కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు శుక్రవారం పట్టణంలో సురక్ష హాస్పిటల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన హాస్పిటల్ ఏర్పాటు కావడం అభినందనీయం అన్నారు. ప్రజలకు నాణ్యమైన, వైద్య సేవలు ఈ హాస్పిటల్ ద్వారా అందుతాయి అన్నారు. హాస్పిటల్ వైద్యులు డాక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ సురక్ష హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు జనరల్ మెడిసిన్ పల్మనాలజీ జనరల్ మెడిసిన్ లో చికిత్సలు అందించడంతోపాటు షుగర్ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు మంత్రి అనగాని సత్యప్రసాద్ వైద్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య నిపుణులు, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని హాస్పిటల్‌లోని విభాగాలను పరిశీలించి, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## ధ్వజ స్థంభ ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శ్రీ శ్రీ పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణము విగ్రహ, శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య, వీరాంజనేయ, నాగదేవత, నవగ్రహ, నందీశ్వర శిఖర కలశ ధ్వజ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు మేళతాళాలతో పూలమాల శాలువా వేసి ఘనంగా ఆహ్వానించారు. ఆలయ పూజారి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని స్వామి వారి తీర్ధ ప్రసాదాలు, ఆశీర్వచనములు పొందారు.

## ముస్లిం సోదరులకు మంత్రి అనగాని బక్రీద్ శుభాకాంక్షలు



రేపల్లె, మేజర్‌న్యూస్: త్యాగం, సహనం,విశ్వాసం, కరుణ, ఐక్యతకు ప్రతీక బక్రీద్. ముస్లిమ్స్ జరుపుకునే పవిత్ర పండుగ బక్రీద్. పవిత్రమైన బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.మనిషి దైవానికి ప్రీతిపాత్రుడు కావాలన్నా, తోటి మానవుల హృదయాల్లో కొలువు తీరాలన్నా త్యాగమే ఉత్తమ మార్గమని ప్రవక్త ఇబ్రహీం జీవితం చెబుతుంది. త్యాగం, సహనం, దానం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలు ప్రవక్తల అచంచలమైన దైవభక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుంది. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుంది. తమకున్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెప్తుంది. ప్రజలందర్నీ అల్లా సుఖశాంతులతో చూడాలని మంత్రి అనగాని కోరారు.

# ప్రోడిజి విద్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ కృష్ణ ప్రసాద్





కర్లపాలెం-బాపట్ల, మేజర్‌న్యూస్: విద్యారంగంలో పోటీ తత్వాన్ని తట్టుకోవడానికి తప్పనిసరిగా విద్యార్థులు సిబిఎస్ఈ విద్యా విధానంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆ దిశగా అద్భుతమైన మౌలిక సౌకర్యాలు కల్పిస్తూ ఏర్పాటు చేసిన ప్రోడిజి విద్యాలయాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. పట్టణ శివారులోని సూర్యలంక రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రొడిజీ విద్యాలయాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తన విద్యాభ్యాసంలో జరిగిన తప్పు, ఒప్పులను తల్లిదండ్రులకు వివరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన విద్యాలయంలో ఆధునిక వసతులతో పాటు, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులను నియమించారని, పోటీ ప్రపంచంలో విద్యార్థులు తట్టుకొని ముందుకు వెళ్లడానికి ఇలాంటి విద్యాలయాలు ఉపయోగపడతాయని గుర్తు చేశారు. మెరిట్ విద్యార్థులతోపాటు చివరి విద్యార్థిని కూడా పైకి తీసుకురావడానికి సరికొత్త ప్రణాళికతో ముందుకెళ్తున్నారని కొనియాడారు. విద్యార్థులు ఏం చేస్తున్నారు.. వారి పాఠశాలల్లో ఏం బోధిస్తున్నారు.. తల్లిదండ్రులు కూడా ప్రశ్నించాలని ,విద్యార్థులు ఎదగటానికి అనువైన వాతావరణాన్ని కుటుంబాలలో కల్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. తన ఫౌండేషన్ ద్వారా మూడు రాష్ట్రాలలో గ్రామీణ ప్రాంతాలలో చేస్తున్న సేవల గురించి వివరించారు. తన విద్యాభ్యాసంలో తీసుకున్న జాగ్రత్తలను అద్భుతంగా తెలియజేశారు. ప్రోడిజి విద్యాలయం చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 21వ శతాబ్దపు అత్యుత్తమ యువతను తీర్చిదిద్దటానికి ఈ పేరుతో ఈ విద్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు అబ్దుల్ కలాం లాంటి వారి బోధనలలో వివరించారు. అంతర్జాతీయ వేదిక జెనీవా సదస్సులో భారత విద్యా విధానంలో జరగాల్సిన పెను మార్పులపై విశ్లేషణను వివరించారు. అత్యుత్తమ యువత రూపుదిద్దుకోవటానికి తీసుకోవలసిన జాగ్రత్తలను గుర్తు చేసుకున్నారు. విద్యాలయంలో ఉన్న వసతులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం ,డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయమ్మ, రైల్వే అడ్వైసరీ బోర్డు మెంబర్ పఠాన్ రాజేష్,యూనియన్ బ్యాంక్ ఆల్ ఇండియా పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం ఎం భాస్కరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ నరాలశెట్టి ప్రకాశరావు, విద్యాలయ డైరెక్టర్లు చింతకాయల పార్థసారథి, పెదమల్లు ఉదయ్ చంద్రరావు, మాంటిస్సోరి మాస్టర్ ట్రైనర్ సూర్య కుమారి, ప్రిన్సిపాల్ సింధూర,ఉపాధ్యాయ బృందం పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటి పర్యటనను విజయవంతం చేయండి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గిద్దలూరు నియోజకవర్గ పర్యటనను విజయవంతం చేయాలని స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తెలుగుదేశం శ్రేణులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గిద్దలూరు నియోజకవర్గానికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రానున్నారని నియోజకవర్గంలోని కొమరోలు, రాచర్ల, కంభం మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు, ప్రారంభోత్సవాల అనంతరం కంభం పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంత్రి పర్యటన తేదీని త్వరలోనే తెలియచేస్తామని, నియోజకవర్గంలోని ఆరు మండలాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని మంత్రి గొట్టిపాటి పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, బోనేని వెంకటేశ్వర్లు, మార్తాల సుబ్బారెడ్డి, కటికే యోగానంద్, సయ్యద్ శానేషా వలి, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాసులు, సొసైటీ బ్యాంకు చైర్మన్లు ముత్తుముల సంజీవ రెడ్డి, దుత్తా బాల ఈశ్వరయ్య, గోపిరెడ్డి జీవన్ రెడ్డి, కేతం శ్రీను, బిజ్జం రవీంద్రారెడ్డి, గుంటక నరసింహ, దుంపా రమణారెడ్డి, ముచ్చుకుంట్ల రామ సుబ్బయ్య, గిద్దలూరు పట్టణ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి త్రయాహ్నిక దీక్షా కళ్యాణ మహోత్సవములు



రేపల్లె మేజర్ న్యూస్: రేపల్లె పట్టణం ఇసుకపల్లి గ్రామములో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ చెన్న మల్లేశ్వర స్వామి వారి యొక్క త్రయాహ్నిక దీక్షా కళ్యాణ మహోత్సవము లు జరుగుతాయని దేవాలయ కార్య నిర్వహణ అధికారి దీవి వెంకట అప్పలాచార్యులు తెలిపారు. శుక్రవారం మహోత్సవముల ఆహ్వాన పత్రికను రాష్ట్రమంత్రి అనగాని సత్యప్రసాద్ కు అందజేశారు. ఈ సందర్భంగా అప్పలాచార్యులు మాట్లాడుతూ 8వ తేదీ నుండి ప్రారంభమగుతాయని 8వ తారీకు స్వామివారిని పెండ్లి కుమారుని చేయుట గణపతి పూజ రాత్రి 7 గంటలకు ధ్వజ ఆరోహణ కార్యక్రమము జరుగుతుందన్నారు. 9వ తారీకు నిత్య పూజా కార్యక్రమాలు రాత్రి ఏడు గంటలకు శ్రీ స్వామివారి యొక్క దివ్య కళ్యాణ మహోత్సవము జరుగును. ఈ కళ్యాణమునకు ప్రత్యక్ష వ్యాఖ్యానము శ్రీమాన్ పండిత దీవి వెంకట నరసింహాచార్యులు చే చేయబడును అని తెలిపారు. ఈ కళ్యాణోత్సవం సందర్భంగా స్వామివారికి అమ్మవారికి పట్టు వస్త్రములు రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ చే సమర్పించ బడును కావున ఈ కళ్యాణోత్సవము నకు భక్త మహాశయులందరూ విచ్చేసి దివ్య కళ్యాణము తిలకించి అనంతరం కళ్యాణ అక్షింతలు స్వీకరించి అమ్మవారి స్వామి వారి రక్షాబంధనములు స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి అయ్యవారల కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరుకుంటున్నాము అని తెలిపారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని ముస్లిం సోదరి సోదరులందరికీ బక్రీద్ సందర్భంగా దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ అంటే త్యాగానికి ప్రతీక అన్నారు. పేదల పట్ల జాలి, దయ, కరుణ కలిగి ఉండడమే ఈ బక్రీద్ సందేశం అన్నారు. బక్రీద్ ని పురస్కరించుకొని ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యం లభిస్తుం దన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి నిదర్శనం అన్నారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో మనం చేసే త్యాగఫలం మనిషి నీ ఉన్నతుడిని చేస్తుందని మహనీయుల త్యాగాలకు చిహ్నంగా ముస్లింలు ఈ బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారు. దర్శి నియోజకవర్గ ముస్లిం సోదరులందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు.



## శివ పార్వతి, ఆంనేయస్వామి విగ్రహ మహోత్సవంలో గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: అభివృద్ధి సంక్షేమం సమపాలల్లో కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని ప్రజా ప్రభుత్వంలో ప్రజలు బాగోగులు చూసుకోవడం మన కర్తవ్యం అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మండలంలోని ఎర్ర ఓబనపల్లి గ్రామంలో శుక్రవారం శివ పార్వతి స్వామి, ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి



లక్ష్మీపాల్గొని ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఏడాది పాలనలో ప్రజలు ఎంతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో దేవుని ఆశీస్సులు పాలకులకు మంచి చేయాలన్న సంకల్పం ముందుకు తీసుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, ఎర్రఓబనపల్లి గ్రామ టిడిపి నాయకులు పోల్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, కృష్ణ రెడ్డి, బ్రహ్మారెడ్డి, బొగ్గవరపు సుబ్బారావు, నియోజకవర్గంలోని వివిద హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి, జనసేన, బిజపి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ప్రజల మధ్యే ఎమ్మెల్యే ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: పదవి ప్రజల కోసం నివాసం కూడా ప్రజల మధ్యే ఉండాలి అనే భావనకు అనుగుణంగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. తన కుటుంబంతో కలిసి పామూరు పట్టణంలో గృహ ప్రవేశం చేసి, ప్రజలతో మరింత దగ్గరయ్యారు. నెల్లూరు రోడ్డులోని పువ్వాడి లక్ష్మయ్య అపార్ట్మెంట్‌లో గురువారం రాత్రి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గృహ ప్రవేశం కార్యక్రమం జరిగింది. పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించగా, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఇది మా కుటుంబం నివాసం కాదు. ప్రజల ఇంటి తలుపు అని కుటుంబ సభ్యులు చెప్పారు. సమస్యలు చెప్పుకోవడానికి, సలహాలు తీసుకోవడానికి ఎప్పుడైనా రావచ్చని తెలిపారు. ఎమ్మెల్యే ఈ నిర్ణయం తీసుకోవడాన్ని కార్యకర్తలు అభినందించారు.

**సేవే లక్ష్యంగా.............**

ఉగ్ర నరసింహారెడ్డి గత ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని గెలుచుకుని శాసనసభకు ఎన్నికయ్యారు. ఇప్పుడు ప్రజల నడుమే నివాసం ఏర్పాటు చేయడం ద్వారా ఆ నమ్మకాన్ని గౌరవించినట్లు అయింది. సామాన్యుల ముంగిటే ఎమ్మెల్యే ఉండటం గొప్ప విషయం అని పలువురు అభిప్రాయపడ్డారు. గృహప్రవేశ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, సయ్యద్ అమీర్ బాబు, షేక్ గౌస్ బాషా, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహా తదితరులు పాల్గొన్నారు.



## పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠలో గొట్టిపాటి లక్ష్మి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఏడాదిపాలెంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు తీస్తుందని భవిష్యత్ తరాలకు దిక్సూచి చంద్రబాబు అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మండలంలోని పూరిమెట్ల గ్రామంలో పోలేరమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ముడ్లమూరు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, ముండ్లమూరు మండలం పూరిమెట్ల గ్రామ టిడిపి నాయకులు, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాల్లో టీడీపీ నేతలు

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు పట్టణంలో వైభవంగా జరుగుతున్న శ్రీ మదన వేణుగోపాల స్వామివారి బ్రహ్మోత్సవాలు భక్తజనంతో కిటకిటలాడుతున్నాయి. ఈ సందర్భంగా పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు,టిడిపి నాయకులతో కలిసి శ్రీ స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న టీడీపీ నేతలు, స్వామివారి సేవలు ఎంతో దైవికమైనవని పేర్కొన్నారు. శ్రీ మదన వేణుగోపా లస్వామి బ్రహ్మోత్సవాలు కార్యక్రమంలో దేవ స్థాన ఈవో గిరి రాజు నరసింహ బాబు, టిడిపి నేతలు బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వ ర్లు(బిల్డర్) , పువ్వాడి రామారావు, తిరివీది జనార్దన్ రావు, సయ్యద్ అమీర్‌బాబు, యిర్రి కోటిరెడ్డి, గోళ్ళ వీరబాబు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ కార్యాలయంలో శుక్రవారం సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాలకు సంబంధించి 27 మంది బాధితులకు రూ.19,42,286లు సీఎం రిలీఫ్ చెక్కులను ఎమ్మెల్యే విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి చీమకుర్తి మండల అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, టిడిపి నాయకులు బొడ్డపాటి చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేషన్ దుకాణాల డీలర్లు సమయపాలన పాటించి ప్రభుత్వం సూచించిన నిర్ణీతవేళల్లో రేషన్ సరుకులు పంపిణీ చేయాలని అదేవిధంగా అక్రమాలకు పాల్పడకుండా వ్యవహరించాలని మండల తహాశీల్దార్ పి.వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఆనికాళ్ళపల్లె రేషన్ డీలర్ ప్రజల నుండి బయోమెట్రిక్ వేలిముద్రలు తీసుకుని సరుకులు ఇవ్వడంలేదని అదేవిధంగా కొందరికి సరుకులు ఇవ్వకుండా డబ్బులు ఇచ్చి ప్రలోభాలు పెడుతున్నట్లు సర్పంచ్ చెరుకుపల్లె రాధాకృష్ణారెడ్డి ఫిర్యాదు చేయడంతో తహాశీల్దార్ వెంకటేశ్వర్లు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ స్థానికులను విచారించగా బయోమెట్రిక్ ముందుగానే వేసుకున్నట్లు సమయపాలన పాటించడం లేదని కొందరు తెలుపగా ప్రభుత్వ నిబంధనల మేరకు వృద్ధులు, వికలాంగులకు ఇంటివద్దనే రేషన్ అందించవలసి ఉండగా బయోమెట్రిక్ వేయించుకుని డబ్బులు ఇచ్చినట్లు వికలాంగులు తహాశీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం రేషన్ దుకాణంలో బయోమెట్రిక్ యంత్రాన్ని సరుకులను తనిఖీచేయగా 50కేజీల బియ్యం తేడా ఉన్నట్లు నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తున్నట్లు తహాశీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ మండలంలో రేషన్ డీలర్లు ప్రభుత్వం నిర్దేశించిన సమయం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం 4గంటల నుండి 8గంటల వరకు సరుకులు ఖచ్చితంగా పంపిణీ చేయాలని ఆకస్మిక తనిఖీలు చేసినపుడు షాపులు తీయని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీలర్లకు తహాశీల్దార్ సూచించారు.

## షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ విజయ మార్తాండేశ్వర స్వామి వారి దేవస్థానానికి సంభందించిన నూతన షాపింగ్ కాంప్లెక్ నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కొబ్బరికాయ కొట్టి శుక్రవారం భూమి పూజ చేశారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం వల్ల దేవస్థానానికి ఆదాయం సమకూరుతుందని ఎమ్మెల్యే అన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓ గిరిరాజు నరసింహబాబు, డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్, వాగిచర్ల వెంకటేశ్వర్లు, జి.మల్లిఖార్జున, ఐవి నారాయణ, పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, టీడీపి మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, టీడీపి నాయకులు కొలిపర్తి మారుతీ కుమార్, సద్గురు మూర్తి, కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న కాపు సంఘం నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోనని వి.ఆర్.నగర్ శ్రీరాచూరి పెద్దమ్మతల్లి ఉత్సవాల సందర్భంగా కాపు నాయుడుల ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలకు ముఖ్యఅతిథులుగా సిఎస్ పురం వచ్చిన కాపుసంఘం జిల్లాఅధ్యక్షుడు ఆమంచిస్వాములు,కావునేత ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్, స్థానిక కాపు నాయకులతో కలిసి పెద్దమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ ప్రతినిధులు మండల కాపుయూత్ ఫోర్స్ అధ్వర్యంలో ఆమంచి స్వాములు, ఆకుపాటి వెంకటేష్‌లకు అమ్మవారి పూలమాలలు వేసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపునాయకుల వెంట పలువురు మండల కాపు నేతలు, కాపు యువకులు, స్థానికులు ఉన్నారు.

## విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి 10వ తరగతి ఉత్తమ ఫలితాల విద్యా ర్థులకు ప్రకటించిన షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డులు ఉలవపాడు శ్రీసాయి ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు సాధించినట్లు కరస్పాండెంట్ కేశవరం వెంకటశేషమ్మ సోమవారం తెలిపారు. ఉలవపాడు గ్రామానికి చెందిన మరపు శివ సాహిత్, కరేడు గ్రామానికి చెందిన నందాల ప్రేమ కుమార్ ప్రతిభ అవార్డులకు ఎంపికయ్యారు. నెల్లూరు కస్తూరిబా కళాక్షేత్రం నందు జరుగు షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డుల కార్యక్రమంలో అవార్డు పొందిన విద్యార్థులకు 20 వేల నగదు, మెడల్, అప్రిసియేషన్ సర్టిఫికేట్లు సాధించారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ మోనిక, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

## వరసిద్ధి వినాయక, సుబ్రహ్మణ్యేశ్వర, అయ్యప్ప స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలం వీర మేడపి గ్రామం నందు నేటి నుంచి శ్రీ వరసిద్ధి వినాయక జీవద్వజ, మూషిక, విమాన శిఖర, సుబ్రహ్మణ్యేశ్వర, అయ్యప్ప స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవములు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతులు భారత ధర్మ దేవత బిరుదాంకితులు పూజ శ్రీ శివ స్వామి వారి మంగళ శాసనములతో గ్రామస్తులు గ్రామ పెద్దలు మరియు ఆలయాల నిర్మాణ ప్రదాత, సనాతన ధర్మ స్ఫూర్తిదాత, ద్వైత అద్వైత సిద్ధాంతాల కనుగుణంగా ధ్యానస్ఫూర్తి శ్రీకృష్ణ వెంచర్స్ అధినేత పాటిబండ్ల కృష్ణస్వామి మరియు ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు అత్యంత వైభవపేతంగా ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడవ రోజు గురువారం ఉదయం 5 గంటలకు గణపతి పూజ పుణ్యాహవాచనము నిత్య హోమములు ఘర్తన్యాస, ధాతు న్యాస, యంత్ర స్థాపన, ముహూర్తం ఉదయం 7 52 నిమిషములకు బింబస్థాపన బింబ కళాన్యాస ధీనుదర్శన పూర్ణాహుతి యజమాన ఆశీర్వచనం కలశ స్థాపన,ద్వజ స్తంభ ప్రతిష్ట,పూర్ణాహుతి యాగ్నిక బ్రహ్మశ్రీ పరాశరం రామకృష్ణాచార్యులు ఆధ్వర్యంలో సేవ క్షేత్ర పీఠాధిపతులు శివ స్వామి మంగళా శాసనములతో జరిగినది. కార్యక్రమంలో ప్రసిద్ధి పీఠాధిపతులు కోటిలింగాల శైవక్షేత్రం పీఠాధిపతులు శ్రీ శ్రీ శివ స్వామి, పూజ శ్రీ హిమాలయ గురుదేవులు, పరమ పూజ శ్రీ సారంగనాథ స్వామి, పరమ పూజ శ్రీ అభినవ కళ్యాణానంద భారతి స్వామి, భవాని శంకరానంద స్వామి, మరియు విశ్వహిందూ పరిషత్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుమతి మాతజి, పలువురు ధార్మిక పెద్దలు స్వామీజీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

**- మాజీ ఎమ్మెల్యే కదిరి**



కనిగిరి, మేజర్‌న్యూస్: ఇస్లాం ధర్మశాస్త్రం ప్రకారం దురాచారాలను, బడుగు, బలహీన వర్గాల అణచివేతను వ్యతిరేకించి ధర్మ సంస్థాపన కోసం, పేదల ఉద్ధరణకు యుగపురుషుడు అజ్రత్ ఇబ్రహీం జీవితాంతం చేసిన త్యాగాలకు ప్రతీకగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకుం టారని కనిగిరి మాజీ ఎమ్మెల్యే,విశాఖపట్నం పార్లమెంట్ వైసీపి పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. పేదలకు దానధర్మాలు చేయాలనే గొప్ప ధ్యేయంతో ఏర్పాటుచేసిన పండుగ బక్రీద్ పండుగ అని అన్నారు. పేదలకు దానధర్మాలతో భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను కనిగిరి నియోజకవర్గంలోని ముస్లిం సోదరీ సోదరీమణులు ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## గుడారమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభం



నిజాంపట్నం, మేజర్ న్యూస్: నిజాం పట్నం పంచాయతీ కోసూరివారిపాలెంలో నెలకొన్న నర్రా వారి విలవేల్పు శ్రీ గుడారమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శుక్రవారం మొదటిరోజు అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఉదయం విఘ్నేశ్వర పూజ, పంచగవ్య పంచ గవ్య ప్రాశన, సాయంత్రం అమ్మవారి విగ్రహాన్ని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని డీజే బాక్స్ సౌండ్లతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నీ జట్టిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య సమక్షంలో దగ్గరుండి జరిపించారు.

## విద్యార్థిని 'హాసిని'కి ప్రతిభా పురస్కారం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: పదో తరగతిలో ఉత్తమ మార్కులు సంపాదించిన విద్యార్థులకు అందించే ప్రతిభా పురస్కారాలకు వేమూరుకు చెందిన విద్యార్థిని చిరుహాసిని ఎంపికయింది.వేమూరు గ్రామానికి చెందిన బాలిక శివన్నారాయణ కుమార్తె చిరుహాసిని ఐదో తరగతి వరకు వేమూరు లోని వివేకా స్కూల్లో విద్యను అభ్యసించి,అనంతరం ఐదు నుండి పది వరకు నారాయణ విద్యాసంస్థల్లో చదువుతూ పది లో 582 మార్కులు సాధించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిభా పురస్కారాలకు ఎంపికయింది. ఈ సందర్భంగా చిరుహాసిని ని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్‌డిపిఓ శ్రీనివాసరావు





నగరం, మేజర్‌న్యూస్: రేపల్లె ఎస్‌డిపిఓ ఎ. శ్రీనివాసరావు మండల కేంద్రమైన నగరం పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి, ఈ-చలానులు నమోదు పెంచాలని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణలో అలసత్వం ప్రదర్శించరాదన్నారు. శక్తి బృందం, మహిళా హెల్ప్ డెస్క్‌లకు విధి నిర్వహణలో తీసికోవాల్సిన తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో రేపల్లె రూరల్ సిఐ సురేష్‌బాబు, ఎస్ఐ భార్గవ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణా తరగతులు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల హైస్కూల్ రోడ్డులోని శాఖాగ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరము శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా 40 రోజుల పాటు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ లో విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి రోజూ తెలుగు, ఇంగ్లీష్ కథలు చదివించడం,మరల వారిచేత చెప్పించడం, స్పోకెన్ ఇంగ్లీష్, మ్యూజిక్ క్లాసులు మోటివేషన్ యోగా మొదలైనవి విద్యార్థులకు ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా మేధస్సుకు పదునుబెట్టేందుకు చదరంగం, క్విజ్, క్యారమ్స్ డ్రాయింగ్, వ్యాసరచన, లూడో, బాటిల్గేమ్, మెమరీగేమ్, అం త్యాక్షరి, మొదలగు వివిధ రకాలైన ఆటలు, పాటలు నేర్పించి పోటీలు నిర్వహించి చదవమైందని గ్రంథాలయ గ్రంథపాలకురాలు డి.ధనమ్మ తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా యంజిసి మార్కెట్ అధ్యక్షులు వేముల చంద్రశేఖర్ రావు, నీలం స్వామ్యేల్ మోజెస్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో చుండూరు కృష్ణమూర్తి, హరిప్రసాద్, రూపాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వంతెనను నిర్మించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: శిధిలావస్థలో ఉన్న వంతెనను తొలగించి కొత్త వంతెన ను ఏర్పాటు చేయాలని రేపల్లె మండల పరిధిలోని గంగడి పాలెం గ్రామ ప్రజలు కోరుతున్నారు.రేపల్లె మండల పరిధిలోని గంగడిపాలెం గ్రామంలో లంక భూము లకు వెళ్లి వరి సాగు చేసే రైతులకు, ఆక్వా రైతుల కు, కృష్ణ నదిలో చేపలు పట్టుకుని జీవనం సాగించే మత్స్యకారులకు, గ్రామంలో ఎవరైనా చనిపోతే స్మశానానికి తీసుకువెళ్లాలన్నా ఈ వంతెనే ఆధారమని అటువంటి ముఖ్యమైన ఈ వంతెన రహదారి లేక కాలువ దాటడానికి అనేక అవస్థలు పడాల్సి వస్తుందని రైతులు, మత్స్యకారులు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1999 వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం బాపట్ల పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి రామానాయుడు కాలువ మీద నిర్మించిన వంతెన ను నేటి వరకు కాలిబాటగా వాడుకుంటూ గంగడిపాలెం గ్రామపంచాయతీ ప్రజలు జీవనం సాగిస్తున్నామని ఒక్కసారిగా వంతెన మధ్యలో స్లాబ్ కుప్పకూలిపోవడంతో ప్రతిరోజు లంక భూములకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని శిధిలావస్థలో కాలినడకన ఉన్న వంతెనను తొలగించి దాని స్థానంలో ట్రాక్టర్ వంటి వ్యవసాయ సాంకేతిక వాహనాలు వెళ్లే పెద్ద వంతెనను ఏర్పాటు చేయాలని గంగడి పాలెం గ్రామపంచాయతీ ప్రజలు కోరుకుంటున్నారు.

## రేపు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ శాసనసభ్యు లు నక్కా ఆనంద బాబు అభినం దనలతోవేమూరు వ్య సాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయుచున్న గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి భానుగంగాధర్ ప్రమాణస్వీ కార మహో త్సవ కార్యక్రమం8 వ తేదీ(ఆది వారం) సాయంత్రం గం 4.00 లకు వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు జరుగుతున్నదని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా నక్కా ఆనంద బాబు, గొట్టిపాటి రవికుమార్ (విద్యుత్ శాఖ మాత్యులు), అనగాని సత్యప్రసాద్ (రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మాత్యులు),కొలుసు పార్థసారధి (రాష్ట్ర గృహ నిర్మాణ మరియు పౌర సంబంధాల శాఖ మాత్యులు),ముఖ్య అతిథులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ (లోక్ సభ ప్యానల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు), ఆలపాటి రాజేంద్రప్రసాద్ (శాసన మండలి సభ్యులు),లు పాల్గొంటారని, మరియు గౌరవ సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. వేమూరు నియోజకవర్గ పరిధిలోని కూటమి నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్య లో ఈ కార్యక్రమానికి హాజరయి విజయవంతం చేయగ లరని వారు కోరారు.

# మండల ప్రజలకు 'బక్రీద్' శుభాకాంక్షలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల ప్రజలకు ముస్లిం మైనారిటీ సోదరులకు త్యాగాలకు ప్రతీకగా నిలిచే పవిత్ర బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు కోవిలం పాడు పంచాయతీ ప్రముఖులు, మండల టిడిపి మైనారిటీ నాయకులు షేక్ బడేనాయబ్ రసూల్ (చంద్రాపూర్, మహారాష్ట్ర) అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా పెద్దలను స్మరించుకుంటూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే బక్రీద్ పండుగను సుఖసంతో షాలతో ఆనందంగా జరుపుకో వాలని అదే విధంగా త్యాగాలకు దానధర్మాలకు ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తున్నట్లు పవిత్రమైన బక్రీద్ పండుగ సందర్భంగా మండల ప్రజలకు ప్రముఖులకు ప్రజాప్రతినిధులకు నాయకులకు అధికారులకు ప్రతిఒక్కరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు షేక్ బడేనాయబ్ రసూల్ అన్నారు.

## ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన గౌరీ అమర్నాథ్



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని చీరాల టీడీపీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ ప్రజల నుంచి అర్జీలు అందుకున్నారు. ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశాను సారం ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను కన్సర్న్ డిపార్ట్మెంట్‌కు పంపి ంచి త్వరగతిన పరిష్కరిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్ర మంలో ప్రజల నుంచి సుమారుగా 87 అర్జీలు రాగా అందులో పెన్షన్ 16 అర్జీలు, ఇళ్ల స్థలా లు 61 అర్జీలు, ఇతర సమస్యలు 10 అర్జీలు అందయాన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, గంజి పురుషోత్తం, యర్ర శివ నాగమల్లేశ్వరి, కారంపూడి పద్మిని, ప్రసన్న, బిజెపి నాయకులు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 20న తపాల పాలసీలను సేకరించుటకు ఏజెంట్ల ఎంపిక

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వ తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించుచున్న తపాల జీవిత బీమా, గ్రామీణ తపాల జీవిత బీమా పాలసీలను సేకరించుటకు గాను ఏజంట్లను ఎంపిక చేయుటకు ఈ నెల 20వ తేదిన ఉదయం 10గంటలకు ప్రకాశం పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ వారి కార్యాలయం ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్య నగర్ - 2 లైన్, ఒంగోలు - 523001 వారి కార్యాలయము నందు వాక్ ఇన్ ఇంటర్వ్యూ కలదన్నారు. ఎంపిక కాబడిన ఏజంట్లకు, వారు సేకరించిన పాలసీలపైన ఆకర్షణీయమైన కమీషను చెల్లించబడును. ఇందులకు కనీసం 10వ తరగతి పాస్ అయ్యి ఉండాలి, 18 సంవత్సరములు నిండి ఉండాలి, ప్రాంతీయంగా బాగుగా పరిచయం ఉండి ఇన్సూరెన్స్ గురించి తెలిసి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల20వ తేది జరుగు సంబంధిత ఎస్ఎస్‌సి/ ఇంటర్మీడియేట్ సర్టిఫికేట్స్, 2 పాస్‌పోర్టు సైజులు సెలెక్ట్ అయిన తరువాత వారు రూ.5వేలు ఎస్ఎస్‌సి/ కెవిపి అకౌంట్ రూపంలో సెక్యూరిటీ డిపాజిట్ చేయాలన్నారు.



## నాటు సారా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహరించాలి: ఎక్సైజ్ అధికారులు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నాటు సారా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరి సహాయం ఎంతో అవసరమని నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిఐ మార్తూరి శ్రీరామ్ ప్రసాద్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని దిండి పంచాయితీ పరిధిలో అధవల, పరిశవారిపాలెం, జంపనివారిపాలెం, యేమినేనివారిపాలెం, కేశనవారిపాలెం గ్రామాలలో నవోదయ 2.0 లో భాగంగా చిన్నగంజాం కళా మండలి వారిచే సారా నిర్మూలన పై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కళా జాతర బృందం సభ్యులు నాటికలు, పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచారు. నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి వారి సిబ్బంది ఆధ్వర్యంలో నాటు సారా తాగితే కలిగే నష్టాలు తయారు చేస్తే ఎదుర్కొనే కేసులు గురించి వివరిస్తూ కళాజాతుల నాటిక రూపంలో వివరించారు. ప్రజలకు నవోదయ 2.0 పై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కే. వెంకటరమణ, కె. మధుసూదన్ రావు, అడాప్షన్ అధికారి అయిన కే. శ్రీనివాసరెడ్డి, పి. శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

## వైభవంగా పూసలబండ్ల ఉత్సవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శ్రీరాచూరిపెద్దమ్మతల్లి ఉత్సవాల సందర్భంగా చివరిరోజు సంప్రదాయంగా నిర్వహించే పూసలబండి ఉత్సవం కమ్మకులస్థులకు అవకాశం రావడంతో ముప్పాళ్ల కుటుంబీకులు అంగరంగ వైభవంగా పూసలబండిపై ఊరేగింపు నిర్వహించి పెద్దమ్మతల్లిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక ముప్పాళ్లవారి ఇంటి నుండి ప్రత్యేకంగా అలంకరించిన పూసలబండిపై ముప్పాళ్ల నారాయణ కూర్చుని ప్రజలకు అభివాదం చేస్తూ మేళతాళాలు మంగళ వాయిద్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పెద్దమ్మతల్లి దేవస్థానం వరకు వెళ్లి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అదేవిధంగా సంప్రదాయబద్ధంగా యాదవుల మూడవ పూసలబండి స్థానిక యాదవబజార్ నుండి మహిళల నృత్యాలు డీజేశబ్దాలు మంగళ వాయిద్యాల మధ్య వైభవంగా పెద్దమ్మతల్లి దేవస్థానం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూసలబండ్ల ఉత్సవంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల

## విశాఖ రైల్వే జోన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

టంగుటూరు, మేజర్‌న్యూస్: విశాఖ సౌత్ రైల్వే జోన్‌కి జీఎంను నియమించిన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విశాఖ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నాడు విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల విశాఖ రైల్వే జోన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్ర రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు. విశాఖ సౌత్ కోస్ట్ రైల్వే జోన్ జీఎంగా నియమితులైన సందీప్ మధుకు అభినందనలు. ఆయన బాధ్యతలు బాధ్యయుతంగా నిర్వర్తించి రైల్వేజోన్ అభివృద్ధి కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. విశాఖ రైల్వే జోన్ వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారు. రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంతో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# పరిశ్రమల స్థాపనకు వచ్చిన అనుమతుల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పరిశ్రమల స్థాపనకు అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులను నిర్దిష్ట గడువు వరకూ వేచి ఉండకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. శుక్రవారం ఆమె అధ్యక్షతన ప్రకాశం భవనములో ప్రత్యేక జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో పరిశ్రమలకు చెందిన వివిధ రాయితీలకు 449 క్లెయిములకు గాను 7 కోట్ల 22 లక్షల రూపాయలను మంజూరు చేశారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతుల కోసం దరఖాస్తు చేసిన వివిధ శాఖలకు చెందిన 137 అనుమతులలో 110 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేశారు. మిగిలిన వాటిని కూడా నిర్దిష్ట గడువులోగా పరిశీలించి అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమ సంస్థ జనరల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు, ఏపీ ఐఐసిఐఎల్ ఎస్.ఈ వెంకటేశ్వర్లు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, నాబార్డు ఏజీఎం రవికుమార్, ఏపీఐఐసీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెనాలి దళిత యువకుల పోలీస్ దాష్టికంపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం : నీలం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెనాలి దళిత యువకులను నడిరోడ్డుపై మంత్రి నాదెండ్ల మనోహర్ కుట్రతో కాకి కోటింగ్ ఇప్పించి దళిత సమాజాన్ని భయభ్రాంతులు చేసిన మానవ హక్కుల ఉల్లంగన ఘటనపై జాతీయ ఎస్సీ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్నామని దళిత హక్కుల పరిరక్షణ సమితి నీలం నాగేంద్రరావు తెలిపారు. అలాగే పోలీసులు కొడితే తప్పేమిటి అని నేరాలకి కులం మతం చూడమంటున్నా దళిత హోంమంత్రి, రాజ్యాంగం నిపుణరాలు, క్రిమినల్ చట్టాల అమలలో ఆరితేరిన హోంమంత్రి వంగలపూడి అనితకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని దళిత సంఘాల నాయకులు ఈ సమావేశంలో తీర్మానించారు. శుక్రవారం స్థానిక సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ ఏప్రిల్ 22న తెనాలిలో దళిత యువకులను తెనాలి టూ టౌన్ 3 టౌన్ సిఐలు రాములు నాయక్ రమేష్ బాబులు అయితా నగర్ వద్ద బహిరంగంగా హైకోర్టు న్యాయవాదితో పాటు మరో ఇద్దరిని లాఠీలతో కొట్టి వాళ్లకాలపై బూట్ కాళ్లతో తొక్కి కూటమి ప్రభుత్వ కాకి హింసను చూపించారు అన్నారు. ఈ ఘటనను వీడియో తీసి పోలీసులే దళితులను భయభ్రాంతులు చేయడానికి సోషల్ మీడియాలో విడుదల చేశారన్నారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించకపోగా సోషల్ మీడియాలో వీడియో వైరల్ అవుతున్నప్పటికీ పోలీసులు కొడితే తప్పేంటని దళితులు న్యాయదేవత రాజ్యాంగ నిపుణరాలు హోం మంత్రి అనిత కాకి హింసకు వంత పాడారు. కూటమి ప్రభుత్వం సనాతన ధర్మం అమలలో భాగంగా తమ పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా తెనాలి దళిత యువకులపై పోలీస్ బహిరంగ హింసను టెస్ట్ మోడల్‌గా చూపించింది అన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, పిల్లి మాలయాద్రి, కొప్పోలు ఏడుకొండలు ఉన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : చీరాల ప్రాంతం నుంచి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శుక్రవారం తెల్లవారుజామును పట్టుకొన్నారు. పెద్దమొత్తంలో రేషన్బియ్యం లారీలో వెళుతుండగా, సమాచారం అందుకున్న అధికారులు చదలవాడ వద్ద లారీ ఆపి పట్టుకున్నారు. లారీని, నాగులుప్పలపాడు పోలీసు స్టేషను తరలించారు.



## గోవధ నిషేధ చట్టంను ఖచ్చితంగా అమలు చేయాలి

### జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు పవిత్ర బక్రీద్ పర్వదినం సందర్భంగా అన్నీ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తన చాంబర్ లో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, అధికారులతో సమావేశమై పవిత్ర బక్రీద్ పర్వదినం సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన వసతులపై సమీక్షించి తగు సూచనలు, ఆదేశాలు జారిచేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధ చట్టం- 1977 కచ్చితంగా అమలు చేయడంతో పాటు బక్రీద్ పర్వదినం సందర్భంగా జంతువుల అక్రమ రవాణా, జంతు వధ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని కబేళాలపై ఆవులు తదితర జంతు అక్రమ రవాణా, జంతువధలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు అవసరమైన సంఖ్యలో చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం, అవసరమైన సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో జంతు అక్రమ రవాణా, జంతువధ జరగకుండా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మతపెద్దలు కూడా తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో ఒంగోలు, కనిగిరి ఆర్డిఒలు లక్ష్మి ప్రసన్న, శ్రీ కేశవర్ధన్ రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి జి. పార్థసారధి, డిటిసి సుశీల, పోలీసు, మునిసిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో హెల్మెట్ల పంపిణీ

### జర్నలిస్టులకు హెల్మెట్లు పంపిణీ చేసిన సిఐ,ఎస్ఐ



పొదిలి, మేజర్‌న్యూస్: ఏపీడబ్ల్యూజే జిల్లా నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెల్మెట్లను శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో మండల జర్నలిస్టులకు సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వేమన లు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్సైలు మాట్లాడుతూ వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్లు వాడడం ఎంతో శ్రేయస్కరమన్నారు. విధి నిర్వహణలో జర్నలిస్టులు తప్పనిసరిగా హెల్మెట్లు వాడాలని కోరారు. అనంతరం ఏపీ డబ్ల్యూ ఎఫ్ జిల్లా కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా నియమితులైన షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్ రాధాకృష్ణకు సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వి వేమన, మీడియా ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ముల్లా బడే, ఓబుల శెట్టి రాధాకృష్ణ, అహ్మద్, రామకోటిరెడ్డి, నర్రా వెంకటేశ్వర్ రెడ్డి, పిల్లి కొండయ్య, ఎరమారెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని ప్రారంభించిన తేలప్రోలు రమేష్



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కొమ్మాలపాడు సమీపంలో అద్దంకి నార్కెట్పల్లి హైవేపై మక్కెన వారి పాలెం గ్రామానికి చెందిన రైతు సాంబశివరావు ఏర్పాటుచేసిన శ్రీకృష్ణ సాత్విక నర్సరీని సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన రైతు యాజమాన్య పద్ధతులతో మిరప మొక్కలను రైతు సాంబశివరావుఏర్పాటు చేశారని రైతులకు ఎంతగానో ఈ నర్సరీ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు మిర్చి తో పాటు వంగ టమాట మొక్కలను పెంచుకోవచ్చునని రైతు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు గోరంట్ల ఎల్లమంద మెడికల్ షాప్ శ్రీను గోరంట్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## 7 నుండి 10వ తేది వరకు ఏపి సేవ పోర్టల్ ద్వారా అందించు సేవలు నిలుపుదల

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ సూచనల మేరకు, గ్రామ/వార్డు సచివాలయ శాఖ నిర్వహిస్తున్న ఏపి సేవ పోర్టల్ను మైక్రోసాఫ్ట్ అజ్యూర్ క్లౌడ్ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డేటా సెంటర్కి తరలింపు (మైగ్రేషన్) చేపడుతోంది. ఈ పనుల నిర్వహణ నిమిత్తం ఈనెల 7వ తేది శనివారం ఉదయం నుండి 10వ తేది మంగళవారం రాత్రి వరకు ఏపి సేవ పోర్టల్ ద్వారా అందించు సేవలను నిలుపుదల చేశారు. ఈ కారణంగా ఈ క్రింది సేవలు ఈ నెల 7 నుండి ఉదయం నుండి 10వ తేది వరకు రాత్రి వరకు అందుబాటులో ఉండవు. ఆదాయ ధ్రువీకరణ పత్రం, సమగ్ర ధ్రువీకరణ పత్రం, భూమి మ్యూటేషన్లు, రేషన్/రైస్ కార్డులు, ఇల్లు స్థల పట్టాలు, వృద్ధాప్య ధ్రువీకరణ పత్రాలు, వివాహ ధ్రువీకరణ పత్రం, రెవెన్యూ వాటర్ ట్యాక్స్, పట్టణ పరిపాలన సంబంధిత సేవలు, మత్స్యశాఖ సేవలపై సేవల మినహా, మిగిలిన ఇతర ప్రభుత్వ సేవలు మీసేవా కేంద్రాలలో అందుబాటులో ఉంటాయి. ఈ అంతరాయానికి చింతిస్తూ, ఈ విషయంలో ప్రజలందరూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం.

చీమకుర్తి, మేజర్‌న్యూస్: 7వ తేది శనివారం 11కెవి దేవరపాలెం ఫీడర్‌లో పిఎంఐ వర్క్ జరుగుతుంది. కావున చీమకుర్తి మండలం దేవరపాలెం బక్కిరెడ్డిపాలెం గ్రామంలో ఉన్న గృహ మరియు గృహేతర వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00గంటల వరకు అంతరాయం కలుగుచున్నది. కనుక వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ చీమకుర్తి డిఈఈ ఆర్ మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు

సూర్య
www.suryaa.com



## నేడు, రేపు ఎంపి మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు, రేపు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పర్యటన వివరాలను కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. నేడు సాయంత్రం 6గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 6.30కి ఒంగోలులో స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. 7.30కి మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 8వ తేదీన ఉదయం 8 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 11కి ఒంగోలులో స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు 2 జరుగుమల్లి మండలంలోని చింతలపాలెం గ్రామంలో బెల్లం నిర్మల సత్యనారాయణ ఆద్వర్యంలో జరుగు వుల్లేరమ్మ తల్లి కొలుపులు కార్యక్రమంలో పాల్గొంటారు. 3 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## ముస్లీం సమాజానికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

### – మాజీ మంత్రి శిద్దా రాఘవరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ముస్లీం సమాజానికి బక్రీద్ పండగ శుభాకాంక్షలను మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తెలియజేశారు. బక్రీద్ పండగ త్యాగానికి, భక్తి విశ్వాసానికి ప్రతీక అని అన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ ఆధ్యాత్మిక భక్తి భావన పేద వారికి సాయం అందించే దానగుణంతో ప్రతి ఒక్కరూ ఆయన మార్గాన్ని అనుసరిస్తూ భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండగ జరుపుకోవాలని అల్లా ఆశిస్సులు మీకు మీకుటుంబ సభ్యులకు అందాలని కోరుకుంటున్నట్లు శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో కోరారు.

## ప్రతిభా అవార్డు గ్రహీతను సన్మానించిన సీఐ



పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతి సంవత్సరం ఇచ్చే ప్రతిభ అవార్డులలో ఈ సంవత్సరం పట్టణానికి చెందిన షేక్ రబ్బానీ ముస్కాన్‌కి లభించింది. శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎం.పి.సి. విభాగంలో 1000మార్కులకు గాను 988 సాధించినందుకు ఈ అవార్డు ఎంపీక అయిందని మండల విధాశాఖధికారి యమ్. శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం ఎస్.వి.ఐ.టి కంప్యూటర్ ఇన్స్టిట్యూట్‌లో ఇంజనీరింగ్ ఫౌండేషన్ కోర్సు నేర్చుకుంటున్న విద్యార్థినిని శుక్రవారం సిఐ. టి. వెంకటేశ్వర్లు , సౌజన్య దంపతులు,ఎస్. వి.ఐ.టి డైరెక్టర్ జక్కం రేణుక రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి విద్య ఓ ప్రమాణికమని చెప్పారు. కష్టపడి ఉన్నత విద్యను అభ్యసిస్తే భవిష్యత్తు ఎంతో బాగుంటుందన్నారు. ప్రతి విద్యార్థి కసితో చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకొని తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకోరావాలని వారు ఆకాంక్షించారు.

# కూటమి సర్కార్ సంక్షేమ పాలనకు ప్రజల మద్దతు





### ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె మేజర్ న్యూస్: రాష్ట్ర పునర్నిర్మాణం పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా అధికారులను ఆదేశించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అనగాని మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, విధ్వంసం అరాచక పాలనలో 30 సంవత్సరాల అభివృద్ధి వెనక్కి వెళ్ళదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరకాలంలో వ్యవస్థలను గాడిలో పెట్టి, రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన పాలన అందించాలనే లక్ష్యంతో ప్రతి శుక్రవారం క్షేత్రస్థాయిలో ప్రజా ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర పునర్నిర్మాణం చేసి దేశంలోనే మన రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలనే ఆశయంతో కూటమి సర్కార్ పనిచేస్తుందన్నారు. గత సంవత్సరం జూన్ 4న రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమన్నారు. అరాచక పాలనపై యుద్ధం చేసిన ప్రజలు కూటమి సర్కార్కు కు 164 సీట్లు ఇచ్చి స్వాగతం పలికారని గుర్తు చేశారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి ప్రతినెల ఒక మంచి కార్యక్రమం చేపట్టాలనే ఆశయంతో కూటమి సర్కార్ పనిచేస్తుందన్నారు. అధికారం చేపట్టిన వెంటనే పింఛన్లను పెంచి ప్రతినెల ఒకటవ తారీఖున ఇంటి వద్ద అందజేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయ అభ్యర్థుల కొరకు డీఎస్సీ నియామకాలు, అన్న క్యాంటీన్లు, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మత్స్యకార భరోసా, ఈ నెల నుండి రైతన్నలకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20వేల పంట సాయం, విద్యార్థులకు తల్లికి వందనం పథకం అమలు, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు, లాంటి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సమస్యాత్మకంగా ఉన్న, సంపద సృష్టించి యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో కూటమి సర్కార్ పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసి, యువతకు మెరుగైన ఉపాధి కల్పించే విధంగా విశాఖలో టిసిఎస్ ఏర్పాటు, తిరుపతిలో మిట్టల్ రిసార్ట్స్ రాయలసీమలో ఏరోస్పేస్ తయారీ యూనిట్లు, రూ.50వేల కోట్ల నిధులతో అమరావతి రాజధాని నిర్మాణ పనులు చేపట్టినట్లు చెప్పారు. గజదొంగల పార్టీ నాయకులు వెన్నుపోటు దినోత్సవం అంటూ కూటమి పాలనపై విషం చిమ్మె ప్రయత్నం చేసి విఫలమయ్యారని విమర్శించారు. ఐదు సంవత్సరాల అరాచక పాలన లో రోడ్ల ధ్వంసం, విధ్వంస, అరాచకం సృష్టించిన వైసిపి పాలకులు వెన్నుపోటు డ్రామాలాడటం సిగ్గుచేటు అన్నారు. స్కీముల పేరుతో స్కాములు చేసి రాష్ట్రాన్ని దోచిన జగన్మోహన్ రెడ్డి తెనాలిలో రౌడీషీటర్లను పరామర్శకు రావడం విచారకరమన్నారు. ప్రజలకు సంక్షేమం అందించాలనే ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో పలు సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో గత సంవత్సర కాలంగా రూ.10 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అందజేయడం జరిగిందన్నారు. పేదరికం నిర్మూలించడానికి పిఫోర్ పథకాన్ని అమలులోనికి తెచ్చి ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కూటమి సర్కార్ పనిచేస్తుందన్నారు. రైతులకు మెరుగైన నీటి పారుదల సౌకర్యాలు కల్పించాలనే ఆశయంతో పంట కాలువల్లో పూడికి తీత పనులు చేపట్టడం, ధాన్యం కొనుగోళ్ళు, విత్తనాలు ఎరువుల సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఐదేళ్ల అరాచకుడి పాలనలో రెవిన్యూ భూములను దోచుకుని ప్రజలను ఇబ్బందులు గురి చేశారని ఆరోపించారు. ఫ్రీ హోల్డ్ భూములు, 22 ఏ లో ఉన్న భూములపై ప్రత్యేక చర్యలు తీసుకొని పేదలకు అందే విధంగా చర్యలు చేపట్టినట్టు చెప్పారు. పేదల సంక్షేమమే ఆశయంగా కూటమి సర్కార్ ప్రతి నియోజకవర్గంలో విద్య వైద్య ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా పాలన చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టాక్ పాయింట్లను మార్క్‌ఫెడ్ డిఎం హరికృష్ణ పరిశీలన

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద బర్లీ పొగాకును కొనుగోలు చేసేందుకు స్టాక్ పాయింట్‌లను పరిశీలన చేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని ఉప్పుగుండూరు మార్కెట్ యార్డు గూడెంను మార్క్ ఫెడ్‌డిఎం హరికృష్ణ పరిశీలించారు. మొత్తం ఎన్నిచెక్కులు, ఎన్ని లారీలు నిల్వ చేయవచ్చు వివరాలు సేకరించారు. సుమారు 20 లారీల సరుకు పట్టవచ్చు అని అంచనాకు వచ్చారు. ఈ సందర్భంగా పొగాకు రైతులు ఉప్పుగుండూరు మార్కెట్ యార్డులోనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. దాంతో డిఎం ప్రస్తుతం స్టాక్ పాయింట్లను పరిశీలిస్తున్నామని కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి పి. వెంకట్రావు రైతు సంఘం నాయకులు రైతులు పాల్గొన్నారు.



## విధి నిర్వహణలో అందించిన సేవలే గుర్తింపునిస్తాయి : ఎస్పీ దామోదర్

### – బదిలీపై వెళ్తున్న ఏఆర్ ఎస్పీ అశోక్ బాబుకి ఆత్మీయ వీడ్కోలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా పోలీస్ శాఖ ఆర్మ్ రిజర్వ్ విభాగంలో విశిష్ట సేవలు అందించిన అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఎం.ఎస్.ఎస్ అశోక్ బాబు ఎఆర్ నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొంది సాధారణ బదిలీలలో భాగంగా మంగళగిరి పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఆర్గనైజేషన్‌కి బదిలీ అవుతున్న ఏ.ఆర్ ఎస్పీ అశోక్ బాబుకి జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఏ.ఆర్ ఎస్పీకి జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ శాలువా కప్పి సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీగా నేను బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఏఆర్ ఎస్పీ పరిపాలన అంశాలపై అన్ని విధాలుగా నాకు సహాయ సహకారాలు అందించారన్నారు. జిల్లాలో 3 సంవత్సరాల 7 మాసాలు విధులు నిర్వహించారని, ఎఆర్ఎస్సై స్థాయి నుండి ఎస్పీ హోదా వరకు ఎదగడం అనేది గొప్ప విజయమని ఎస్పీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహిళ డిఎస్పీ రమణ కుమార్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మహిళా పియస్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ విజయకృష్ణ, సిసియస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఎఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.





# సిపిఎం సీనియర్ సభ్యులు బాపూజీ మృతి



చీరాల, మేజర్‌న్యూస్: సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు కామ్రేడ్ పాదర్తి బాపూజీ (70) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. పట్టణంలోని 25 వ వార్డు గాంధీనగర్ గౌస్ బేగ్ తోటలో నివాసం ఉంటున్న బాపూజీ గతంలో సిపిఎం కమిటీ సభ్యునిగా ఉంటూ వృత్తి దారుల సమస్యల పై, ప్రజా సమస్యలపై అనేక పోరాటాలలో పాల్గొన్నారు. అయితే ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో శుక్రవారం ఉదయం ఆయనకు గుండెపోటు రావటంతో కుటుంబ సభ్యులు హుటా హుటిగా ఆయనను ఆటోలో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్యులు వైద్య సేవలు అందిస్తుండగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో ఆయన మృతదేహాన్ని స్వగృహానికి తరలించారు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, డివిజన్ కార్యదర్శి ఎన్.బాబురావు, సీనియర్ నాయకులు పి.కొండయ్య, ఎం.వసంతరావు, భగవాన్ దాస్‌లతో కలసి కామ్రేడ్ బాపూజీ మృతదేహానికి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలియజేశారు. కాగా ఆయన అం త్యక్రియలలో ఆ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి సురేష్, సిపిఎం నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పలువురు పాల్గొ న్నారు. కాగా మృతుడు కామ్రేడ్ బాపూజీ కుమారుడు సాయి రాం యువజన సంఘం కార్యదర్శిగా బాధ్యతలో ఉన్నారు. మృతునికి ముగ్గు రు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.



## సచివాలయాలకి అంబేద్కర్ చిత్రపటాలను అరుణ్ దీప్ బహుకరణ

కంభం, మేజర్‌న్యూస్: స్థానిక కందులాపురం పంచాయతీ కార్యాలయంలో నవ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాలను స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీర భద్రాచారి చేతుల మీదుగా శుక్రవారం కందులాపురం గ్రామంలోని మూడు సచివాలయాలకి దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ దీప్ బహుకరించారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోలను ఉచితంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంఘం వాళ్ళు బహుకరించడం అభినందనీయం అని ఎంపిడివో అన్నారు. ఈ కార్యక్రమంలో కంభం మండల విస్తరణాధికారిణి బి.విజయ లక్ష్మి, కార్యదర్శులు ఎ.జోస్యులు, పి.సునీత, బిల్ కలెక్టర్ బేగ్‌లతో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## బెల్టు షాపులపై ఎక్సైజ్ పోలీసులు దాడులు

### - 15 మద్యం సీసాలు స్వాధీనం

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో బెల్ట్ షాపులపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. దాడులలో అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న వెంకటేశ్వర్లు అను వ్యక్తి వద్ద నుండి 180 యం.యల్ పరిమాణము గల 15 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ దాడులలో దర్శి ఎక్సైజ్ ఎస్ఐ వి.ఆర్.సత్యనారాయణ రావు,సిబ్బంది ఖాసిం పీరా, సిహెచ్ సాయి బాబా, ఎన్.శ్రీనివాసరావులు పాల్గొన్నారు. గ్రామాలలో ఎవరైనా అక్రమ మద్యం అమ్మకాలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పెద్దమ్మతల్లి ఉత్సవాలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని వి.ఆర్.నగర్ నందు వెలసి భక్తుల కోర్కెలు తీర్చే అమ్మవారుగా మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే మహిమాన్వితమైన శ్రీరాచూరి పెద్దమ్మతల్లి తిరుణాళ్ళ ఉత్సవాలు భక్తుల పొంగళ్ళు నైవేద్యం, గుర్రం ఉత్సవం, పూసల బండ్లు ఊరేగింపు మొక్కుబడులు సమర్పణతో గురువారం రాత్రి వైభవంగా ఉత్సవాలు ముగించారు.గత శనివారం నుండి గురువారం వరకు ఏడురోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో సంప్రదాయ బద్ధంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అదేవిధంగా ఉత్సాహపరిచే సాంఘిక నాటకాలు ప్రదర్శించి వైభవోపేతంగా పెద్దమ్మతల్లి పుట్టబంగారం, గ్రామోత్సవం, గుర్రం పూసల బండ్లు ఊరేగింపు, భారీసంఖ్యలో మహిళలు పొంగళ్ళు నెత్తినపెట్టుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించడం గురువారం రాత్రి మొక్కుబడులు సమర్పించడంతో పెద్దమ్మతల్లి ఉత్సవాలు ఘనంగా ముగించారు. ఈసందర్భంగా భక్తులు ప్రజలు భారీసంఖ్యలో పెద్దమ్మతల్లిని దర్శించుకుని పూజలుచేసి ఆనందంగా ఉత్సవాలు జరుపుకున్నారు. పామూరు సిఐ భీమానాయక్ ఆధ్వర్యంలో దేవస్థానం కమిటీ ప్రతినిధులు పట్టణ ప్రముఖులు పెద్దలు స్థానికులు ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## దేశ సమగ్రతను ఐక్యంగా కాపాడుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: దేశ సమగ్రతను ఐక్యంగా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి తెలియజేశారు. శుక్రవారం కనిగిరి మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో మతసామరస్యం దేశ సమగ్రతకై అనే అంశంపై ఐక్యత సదస్సును సిపిఎం పట్టణ కార్యదర్శి సీసీ కేశవరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జివ కొండారెడ్డి మాట్లాడుతూ పెహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులు చేయడం దుర్మార్గమన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయటం పేరుతో బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య చిచ్చు పెట్టడం ముస్లింలను ఇబ్బంది పెడుతున్నారు. పహల్గంలో దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను అదుపులోకి తీసుకోవడంలో బిజెపి ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. మత విద్వేషాలకు తావు లేకుండా ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని దేశ సమగ్రతకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒకే పాస్టర్ల సంఘం నాయకులు సుధాకర్, సిపిఎం నాయకులు ఎస్.కె.బషీర, ఏడుకొండలు, నరేంద్ర, యు.పిచ్చయ్య, ప్రసన్న, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు: మాజీ ఎమ్మెల్యే కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఇస్లాం ధర్మశాస్త్రం ప్రకారం దురాచారాలను, బడుగు, బలహీన వర్గాల అణచివేతను వ్యతిరేకించి ధర్మ సంస్థాపన కోసం మరియు పేదల ఉద్ధరణకు యుగపురుషుడు అజ్రత్ ఇబ్రహీం జీవితాంతం చేసిన త్యాగాలకు ప్రతీకగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకుంటారని కనిగిరి మాజీ ఎమ్మెల్యే,విశాఖపట్నం పార్లమెంట్ వైసీపి పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. పేదలకు దానధర్మాలు చేయాలనే గొప్ప ధ్యేయంతో ఏర్పాటుచేసిన పండుగ బక్రీద్ పండుగ అని అన్నారు. పేదలకు దాన ధర్మాలతో భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను కనిగిరి నియోజకవర్గంలోని ముస్లిం సోదరీ సోదరీమణులు ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## శాంతియుతంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలి




కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలోని ముస్లిం సోదరులందరూ బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ జె.నాగరాజు శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులందరూ అల్లా చూపిన మార్గంలో శాంతియుత వాతావరణం లో బక్రీద్ పండుగ వేడుకలు జరుపుకోవాలని, నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన తెలియజేశారు. ప్రధానంగా గోవధ చట్టరీత్యా నిషేధమని, కావున ఎక్కడ కూడా గోవధను చేయకుండా, అందుకు ప్రోత్సహించకుండా ఉండాలని, ఒకవేళ అందుకు వ్యతిరేకంగా వ్యవహరించిన, సహకరించిన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎక్కడ ఎలాంటి గొడవలకు, ఘర్షణలకు తావివ్వకుండా శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించకుండా, వాటిని అనుసరిస్తూ బక్రీద్ పండుగను జరుపుకోవాలని తెలియజేశారు. అలాగే మండలంలోని ముస్లిం సోదరులందరికీ ముందస్తుగా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సౌజన్య కన్వెన్షన్ హాల్ నం దు తిమ్మిశెట్టి వెంకటరమణ, లక్ష్మీ కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులు సుజన, పవన్ సాయిలను గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు: ఎస్‌టిఆర్



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: ఇస్లాం ధర్మశాస్త్రం ప్రకారం దురాచారాలను, బడుగు, బలహీన వర్గాల అణచివేతను వ్యతిరేకించి ధర్మ సంస్థాపన కోసం, పేదల ఉద్ధరణకు యుగపురుషుడు అజ్రత్ ఇబ్రహీం జీవితాంతం చేసిన త్యాగాలకు ప్రతీకగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకుంటారని మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. దానధర్మాలతో భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను మండలంలోని ముస్లిం సోదరీ సోదరీమణులు ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిపిఎం నేత ఊసా కుమారుడు మృతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణానికి చెందిన సిపియం మండల నాయకులు ఊసా వెంకటేశ్వర్లు రాజ్యలక్ష్మి దంపతుల కుమారుడు ఊసా హర్షవర్ధన్(26) గురువారం రాత్రి ఆకస్మిక మృతి చెందడంతో ఊసా కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోగా హర్షవర్ధన్ మృతిపట్ల పలువురు కంటతడిపెట్టి పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలిసిన జిల్లాకు చెందిన పలువురు సిపియం నాయకులు మండలంలోని పలుగ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు వివిధపార్టీలకు చెందిన నాయకులు ప్రజలు తండోపతండాలుగా హర్షవర్ధన్ మృతదేహానికి నివాళులర్పించి ఊసా వెంకటేశ్వర్లు రాజ్యలక్ష్మిలను ఓదార్చి పరామర్శించి ధైర్యంగా ఉండాలని భగవంతుని విధిరాత అని పలువురు అన్నారు. ఈ సందర్భంగా నివాళులర్పించిన వారిలో సిపియం నాయకులు షేక్ మాబు, పూనాటి ఆంజనేయులు, సయ్యద్ హనీఫ్, జి.వి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, జాలా అంజయ్య, సిద్దయ్య, బడుగు వెంకటేశ్వర్లు, జయంతిబాబు, పి.వెంకటరావు, పి.సి.కేశవరావు, కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రెటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, పలువురు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని రంగారెడ్డిపల్లి గ్రామం సమీపంలో అమరావతి, అనంతపురం జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనగా ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారు ఇద్దరు కనిగిరి చెందినవారు, మరొకరు రాచర్ల మండలం రంగారెడ్డి పల్లికి చెందిన బొంత కార్తీక్ రెడ్డిగా గుర్తించారు. పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# బక్రీద్‌కు పటిష్ట భద్రత ఏర్పాట్లు: ఎస్పీ తుషార్ డూడి



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: సర్వమత సమ్మేళనమైన భారతదేశంలో ఒకరి మనోభావాలను మరొకరు గౌరవిస్తూ మత సామరస్యాన్ని చాటి చెప్పాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శుక్రవారం ముస్లిం సోదర, సోదరీమణులకు, బక్రీద్ పర్వదినాన్ని జరుకొనే పోలీస్ సిబ్బందికి, పాత్రికేయులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. త్యాగానికి ప్రతీక అయిన ఈద్ అల్ అధా (బక్రీద్) శనివారం నిర్వహించనున్న నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లను జిల్లా పోలీస్ యంత్రాంగం చేసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణు లందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఐక్యత, ప్రేమ, త్యాగాలకు ప్రతీకగా జరుపుకునే ఈ పర్వదినం సందర్భంగా జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన భద్రతా చర్యలను తీసుకున్నామన్నారు. ఇప్పటికే ముస్లిం, ఇతర మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. భద్రత మరింత బలోపేతం చేయడంలో భాగంగా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డ్రోన్లను నిఘా కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సోషల్ మీడియా ఇతర డిజిటల్ మాధ్యమాల పై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరు వ్యాఖ్యానించినా, వదంతులు వ్యాపింపజేసినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించినా, వదంతులను వ్యాపింపజేస్తున్నట్లు సమాచారం తెలిసిన సంబంధిత పోలీస్ అధికారులకు (లేదా) టోల్ ఫ్రీ నెంబర్లు 112/100లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## ముస్లిం సోదర, సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు: జంకె వెంకట రెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర, సోదరిమణులకు నెల్లూరు జిల్లా పార్లమెంటు నియోజక వర్గ పరిశీలకులు, ఏపీఐఐసీ మాజీ చైర్మన్ మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కొరకు ప్రతి మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశాన్ని బక్రీద్ మనకు అందిస్తుందని తెలిపారు. అలాగే, తమకు ఉన్న దాంట్లో నుండి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు. ఆ అల్లాహ్ ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు ఏపీఐఐసీ మాజీ చైర్మన్ మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి ఆకాంక్షించారు.

## శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగ జరుపుకోవాలి: సిఐ సుబ్బారావు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావు బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం పీస్ కమిటీ సభ్యులకు ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను పాటిస్తూ శాంతియుత వాతావరణంలో పండగ నిర్వహించుటకు సహకరించాలని సూచించారు. ప్రజలందరూ సామరస్యంగా పండుగ జరుపుకోవాలని తెలియజేస్తూ, మార్కాపురం పట్టణ ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## హెల్మెట్‌పై అవగాహన: ఎస్సై నాగమల్లేశ్వరరావు

టంగుటూరు, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు పేర్కొన్నారు. అలాగే వాహనదారులు డ్రైవింగ్, లైసెన్సు, ఇన్సూరెన్స్, బండి కాగితాలు కలిగి ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాలలో 80శాతం హెల్మెట్ లేకుండా మరణిస్తున్నారని, అందువలన ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించుకొని క్షేమంగా ప్రయాణం చేయాలని ఎస్సై నాగమల్లేశ్వరరావు టంగుటూరు టోల్ ప్లాజా వద్ద ద్విచక్ర వాహనదారులకు హెచ్చరించారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో యోగాంధ్ర



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రంగ సుబ్బారాయుడు అధ్యక్షతన యోగాంధ్ర 2025 సందర్భంగా మొదటి విడత చివరి రోజున సచివాలయం స్థాయిలో సెలెక్ట్ కాబడిన వారికి పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీల నందు ఎంపీడీవో, ఎంఈఓ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌యంయంయస్‌కు 10 మంది విద్యార్థుల ఎంపిక

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం 8వతరగతి విద్యార్థులకు అందించే జాతీయ ప్రతిభ పారితోషకం పథకానికి మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన పదిమంది విద్యార్థులు ఎంపికయినట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా మండలంలోని సి.నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి దుగ్గిరెడ్డి మంజూష, పల్లా రామకృష్ణ, గుమ్మా భవ్యశ్రీ, కోనేటి అశ్విని, అవ్వారి జ్ఞానప్రసన్న అదేవిధంగా శీలంవారిపల్లె కె.వి.నరసయ్యలక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుండి చావా వెంకట మహి, మేకల మనోహర్, చెన్నపునాయునిపల్లె పాఠశాల నుం డి జి.వి.వైష్ణవి, కువ్వారపు వర్షిత్,అంబవరం పాఠశాల నుండి వి.సంతోష్ ఎంపికైనట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపారు. ఎన్‌యంయంయస్‌కు ఎంపిక యిన విద్యార్థులను అందుకు కృషిచేసిన ఉపాధ్యాయులను పలువురు అభినం దించారు.

## అనుమానస్పదంగా రైతు మృతి




కొండేపి, మేజర్‌న్యూస్: మండలం కేంద్రంలోని కొండపి టంగుటూరు రోడ్డులోని హెరిటేజ్ పాల కేంద్రం ప్రక్కన ఉన్న వెంచర్లో అనుమాన స్పదంలో రైతు మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. స్థానికులు తెలియ చేసిన వివరాల ప్రకారం మండలం లోని నెన్నూరుపాడు గ్రామానికి చెందిన చల్లా మధుసూదనరెడ్డి(43) అను రైతు టంగుటూరు రోడ్డులోని ఓ ప్రవేటు వెంచర్లో ఉన్న తాటాకుల గుడిసెలో మృతి చెందారు. స్థానికులు పులువురు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 4వ తేదినాడు కొండపిలో ని నిర్వహించిన వెన్నూరుపోటు కార్యక్రమానికి హాజరు అయినట్లు చూసిన సాక్షులు తెలియ జేశారు. అనంతరం మృతి చెందిన ప్రదేశానికి వెళ్లి ఉంటాడని వారు అనుమానంగా తెలిపారు. మృతుడు రెండు రోజుల క్రిందటే చనిపోయి ఉండగా మృత దేహం ఉబ్బిపోయి దుర్వాసన వస్తుంది మృ తుడు ఏ కారణంతో మృతి చెందాడు అనేది ఎవరు స్పష్టంగా తెలియకపోవడంతో అనుమాన స్పద మృతిగా బావిస్తు న్నారు. కుటుంబసభ్యులు మాత్రం పొగాకు రైతు అయినందు వలన అ ప్పుల బాధకు తాళలేక చనిపోయి ఉంటాడని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కొండపి ఎస్ఐ ప్రేమకుమార్ తెలిపిన వివరాల మృతి చెందిన వ్యక్తి 4వ, 5వ తేది కూడా ఇంటికి రా కపోవడంతో పాటు ఈ రెండు సెల్ఫోన్ రింగి అవుతుందని కుటుంబసభ్యులు తెలిపారు.. 6వ తేది అనగా శుక్రవారం నాడు సెల్ఫోన్ రింగు కాకపోవడంతో కుటుంబ సభ్యులు కొండపి పోలీసు స్టేషన్ పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆ మేరకు మేము విచారించే క్రమంలో స్థానికులు వెంచర్లో మృ త దేహం ఉన్నట్లు సమచారం ఇవ్వడం జరిగింది. వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహానికి పంచనామా నిర్వహించి పియం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కి తరలించినట్లు తెలిపారు. మృతి ఏ విదంగా జరిగినదో విచారణలో తెలాల్సి ఉందని ఆయన తెలిపారు.



## భాష్యం విద్యార్థికి జేఈఈ అడ్వాన్స్‌లో ర్యాంకు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి భాష్యం విద్యార్థి జేఈఈ అడ్వాన్సులో ర్యాంకు సాధించారు. జేఈఈ అడ్వాన్స్ 2025లో ఓపెన్ క్యాటగిరీలో 33 ర్యాంకు ఈడబ్ల్యూఎస్‌లో 3వ ర్యాంకును దర్శి భాష్యం విద్యార్థి సోమిశెట్టి వెంకట సాయి చక్రి సాధించారు. విద్యార్థిని అభినందిస్తూ దర్శిపట్నంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డి.ఎస్.పి లక్ష్మీనారాయణ విద్యార్థిని అభినందించారు. ర్యాంకు సాధించిన విద్యార్థికి భాష్యం చైర్మన్ రామకృష్ణ అభినందించారు. అదేవిధంగా ప్రకాశం జిల్లా జోనల్ ఇంచార్జ్ శ్రీకృష్ణ గణేష్ పాఠశాల ప్రిన్సిపాల్ జగదీష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ అభినందించి తల్లిదండ్రులని దుశ్శాలువాతో సత్కరించారు.

## ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్న పురపాలక సంఘ సిబ్బంది



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి నేతృత్వంలో పట్టణంలో పెద్ద ఎత్తున ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్న పురపాలక సంఘ సిబ్బంది. ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను ఇప్పటికే ప్రజలకు తెలియజేశాం.వ్యాపార వర్తుకులకు ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నివారించడానికి సహకరించాలని కోరారు. ప్రతిరోజు ప్లాస్టిక్ కవర్లు, గ్లాసుల నివారణపై ప్రజలకు షాపుల వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. అయినప్పటికీ కొందరు వ్యక్తులు దొంగ చాటుగా ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు తీసుకొచ్చి అమ్ముతున్నారు. పక్కా సమాచారంతో పెద్ద ఎత్తున ప్లాస్టిక్‌ను మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి స్వాధీనం చేసుకున్నారు.

## విద్యార్థినికి సీఎం ప్రతిభ అవార్డు




దర్శి, మేజర్‌న్యూస్: ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రకటించే సీఎం ప్రతిభ అవార్డుకు దర్శిలోని మాస్టర్స్ జూనియర్ కాలేజీ విద్యార్థిని ఎంపికైనట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. ఆ కళాశాలకు చెందిన కోలా శాంతి ఇంటర్మీడియట్‌లో 1000కి 990 మార్కులు సాధించింది. ఆ విద్యార్థిని సీఎం ప్రతిభ అవార్డుకు ఎంపికైనట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థిని శాంతిని అధ్యాపకులు కళాశాల యాజమాన్యంతో పాటు పలువురు అభినందించారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: త్యాగనిరతికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర, సోదరిమణులకు గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కొరకు ప్రతి మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశాన్ని బక్రీద్ మనకు అందిస్తుందని తెలిపారు. అలాగే, తమకు ఉన్న దాంట్లో నుండి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకో వాలని అన్నారు. ఆ అల్లాహ్ ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని అన్నా రాంబాబు ఆకాంక్షించారు.

## రోడ్డు ప్రమాదంలో మోటారు సైకిలిస్టుకి తీవ్రగాయాలు



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని పేర్న మిట్ట చెరువు కట్ట వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. బుల్లెట్ వాహనాన్ని ట్రాన్సుపోర్టు ఆటో ఢీ కొన్నది. ఈ ప్రమాదంలో బుల్లెట్ పై వెళ్తున్న దర్శి మండలం నాగంబొట్లవారిపాలెంకు చెందిన షేక్ సైదాకి తీవ్రగాయాలు. 108 ద్వారా క్షతగాత్రుని వైద్య సేవలు నిమిత్తం ఒంగోలులోని రిమ్స్ వైద్యశాలకు తరలించారు.